బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీఎమ్మెల్యే



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

కొత్త కోట, డిసెంబర్ 29 : మండలంలోని రామనంత పురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి తల్లి వెంకటమ్మ గత వారం రోజుల కిందట మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంక ట్వేర్‌రెడ్డి అక్కడి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కొండన్న, వెంకటన్న కుటుంబ సభ్యులను కలిసి వారిని కూడా పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశినివి శ్రే శ్వర్, మాజీ జెడ్పీటీసీ వామన్ గౌడ్, మాజీ సర్పంచ్ చెన్నకేశవ డ్డి, ఆకుల శ్రీనివాసులు, ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటేబెల్ట్ గ్రేడింగ్‌టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

కొత్త కోట, డిసెంబర్29 : పట్ట ణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో బెల్టు గ్రేడింగ్ టెస్ట్ పోటీలు నిర్వ హించారు. పోటీల్లో దాదాపు 50 మంది విద్యార్థినులు పాల్గొని చక్కటి ప్రతిభను కనపరిచి బెల్టు సరి ఫికెట్లు సాధించారు. వీరిలో ఫండమెంటల్ బేసిక్స్, కిక్, కటాస్, లెగ్ లిఫ్టింగ్ మరెన్నో విభాగాల్లో చక్కటి ప్రతిభ కనబర్చారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా భార తీయ విద్యా మందిర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ డ్డి, ఏజాజ్ అలీ ప్రతిభ కనపరిచిన విద్యార్థి, విద్యార్థులకు బెల్ట్, సరి ఫికెట్లు అందజేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్న వయసులో విద్యార్థులు కరాటే శిక్షణ తీసు కోవడం చాలామంచిదని దీనివలన జాతీ య, అంతర్జాతీయస్థాయిలో పాల్గొని ఉన్న తశిఖరాలకు చేరు కోవచ్చన్నారు. అంతేకాకుండా స్పోర్ట్స్ కోటాలో 5శాతం రిజ ర్వేషన్ ప్రభుత్వ ఉద్యోగాల్లో పొందవచ్చన్నా రు. కార్యక్రమంలో మాస్టర్ అబ్దుల్‌నబీ, క్లబ్ సీనియర్ మాస్టర్ ఇఫ్తార్ రఫీఖాద్రి, వెంకటేశ్, పృథ్వీరాజ్, అనితారెడ్డి, సుమ, మంజునా థ్ రెడ్డి, శివరాజ్, పరమేశ్ పాల్గొన్నారు.

సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

పెబ్బేరు, డిసెంబర్ 29 : కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కేటాయించిన మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ వెంక ట్వేర్లు ఆదేశించారు. పెబ్బేరు, శ్రీరంగాపురం మండ లాల్లో ఐకేపీ, సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రాల్లో ధాన్యం వర్షానికి తడ చి పోకుండా టార్పాలిన్లను కప్పిఉంచాలని సూచించారు. ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, రైతులకు సకాలంలో డబ్బులు జమయ్యే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వాలు

సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 29 : దేశంలో, రాష్ట్రంలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవ హరిస్తున్నాయని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో పీడీఎస్‌యూ ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమా వేశాన్ని నిర్వ హించారు. సమా వేశానికి పవ న్ కుమార్ అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా అడు గులు వేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే జాతీయ విద్యావిధానం 2020 తీసుకువచ్చి విద్యను కాషాయికరణ చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం జరి గిందన్నారు. రాష్ట్రంలో విచ్చల విడిగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమ తులు ఇచ్చిందని, విశ్వ విద్యాల యాల్లో కులం, మతం పేరుతో విద్యార్థుల మధ్య చిచ్చు పెడు తుందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తానని చెప్పి అధికారం వచ్చాక కనీసం విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదని, అందుకు విద్యారంగంపై ఉన్న రేవం ద్డి ప్రభుత్వ చిత్త శుద్ధి అర్థమ వుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.7,800కోట్లకు పైగా పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకా యిలు విడుదల చేయాల్సి ఉంటుందని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని , విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి విద్యను కాపాడుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నస్రిన్ సుల్తానా, తాయన్న, రాజు, వెంకటేశ్‌గౌడ్, యశ్వంత్, గణేశ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్యంపై ఏదీ పట్టింపు..!

- వెంటాడుతున్న వాహనాల కొరత
- రెండు నెలలుగా వేతనాలు రాలే
- ఇబ్బందుల్లో కార్మికులు

గద్వాల టౌన్, డిసెంబర్ 29 : గద్వాల మున్సిపాలిటీలో పారిశుధ్యం లోపించింది. మరో నెల రోజుల్లో పాలకవర్గం సమయం ముగుస్తున్నది. ఇటు పాలకులు, అటు అధికారులు పారి శుధ్యంపై దృష్టి సారించలేదు. ఫలితంగా పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో పట్టణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గద్వాల మున్సిపాలిటీలో ఇలా..

మున్సిపాలిటీలో మొత్తం 37 వార్డులు ఉన్నాయి. పట్టణ ప్రధాన రహదారుల గూండా పారిశుధ్య నిర్వహణకు 177మంది కార్మికులు ఉన్నారు. అలాగే చెత్త సేకరించేందుకు 19ఆటోలు ఉండగా ఒక ఆటో మూలనపడ్డది. ట్రాక్టర్లు 7, ఒక డోజర్, ఒక జేసీబీ, స్వీపింగ్ మిషన్, ఒక నాలా మిషన్ ఉంది. అయితే నాలా మిషన్ రిపేరుకు రావడంతో దానిని మూలనపడేశారు. స్వీపింగ్ మిషన్‌ను ఈ మధ్యనే మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెచ్చారు. వార్డులకు తగ్గ వాహనాలు లేక పోవడంతో చెత్త సేకరణ ఇబ్బందిగా మారింది. అన్ని వార్డులకు వాహనాలు వెళ్ల లేని పరిస్థితి నెలకొన్నది. ఉన్న వాహనాలు కూడా తరచుగా రిపేరుకు వస్తుండడంతో సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. డంప్‌యార్డు పట్టణానికి ఐదు కిలో మీటర్ల దూరం ఉండడంతో అంతదూరం వెళ్ల లేక పట్టణ పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో చెత్తను డంపుచేస్తున్నారు. దీంతో పట్ట ణంలోని ఖాళీ స్థలాలన్నీ కూడా చిన్న డంపింగ్‌యార్డులు మారిపో తున్నాయి.

రెండునెలల వేతనాలు పెండింగ్..

గద్వాల పట్టణంలో పేరుకుపోయిన చెత్తచెదారం

మున్సిపాలి టీలో ఔట్ సోర్సింగ్ విధానంలో కార్మికులు విధులు నిర్వ హిస్తున్నారు. వీరికి ప్రతినెలా వేతనాలు అందడం గగనమైంది. ప్రతి మూడు, నాలుగు నెలల కోసారి వేతనాలు రావడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం రెండు నెలల వేతనం కార్మికులకు రావల్సి ఉన్నది. కాని వేతనాల చెల్లిం పులో అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారన్న ఆరోప ణలు కార్మికుల నుంచి వినిపిస్తున్నాయి. సమ్మెలు, నిరసనలు చేస్తే తప్పా వేతనాలు వచ్చే పరిస్థితి లేదంటున్నారు కార్మికులు.

మూడు నెలల వేతనం చెలించాల్సి ఉండగా ఒక నెలా వేతనం మాత్రమే చెల్లించి చేతులు దులు పుకొన్నారని, ఎలా విధులు నిర్వహించాలని, మాకు కుటుంబం ఉందని ఎలా పోషించుకోవాలని కార్మికులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

మూలనపడ్డ నాలా క్లీనింగ్ మిషన్

చెత్తనుసేకరిస్తున్న కార్మికులు

కొనసాగుతున్న సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె

వనపర్తిలో సమ గ్ర శిక్షా ఉద్యో గులు సంఘీ భావం తెలు పుతున్న ఉపా ధ్యాయ సంఘాల నేతలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 29 : సమగ్ర శిక్షా ఉద్యో గుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరింది. ఆదివారం చేపట్టిన సమ్మెకు ఉపాధ్యాయ సంఘాలు పీఆర్‌టీయూ టీజీ, ఎస్‌టీయూ, టీఎ స్‌జే హెచ్‌ంఏ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ కేజీబీవీలో బోధన, బోధనేతర సిబ్బంది సమ్మెలో ఉండడం వలన విద్యావ్యవస్థ కుంటుపడిందని, పరీక్షల కోసం సిద్ధమయ్యే విద్యార్థులు సిలబస్ పూర్తికాక , ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. మండలంలో మధ్యాహ్న భోజనం పథకం, స్కూళ్లకు సంబంధించిన ఇతర అవసరాలు అందించే ఉద్యోగులంతా సమ్మెబాట పట్టడంతో సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమగ్రశిక్షా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్య క్రమంలో సమగ్రశిక్షా ఉద్యో గులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

20వ రోజుకు.

గద్వాలటౌన్, డిసెంబర్ 29 : రెగ్యులర్ చేయడంతో పాటు వివిధ డిమాండ్లనే ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్న షర తుతో ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన నిరసన సమ్మె కొనసా గుతుంది. జిల్లా కేంద్రంలోని స్మృతివనం ఎదుట చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నది. సమ్మెలో భాగంగా ఉద్యో గులు చేతులకు సంకేళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. తమ సమస్యలు పరి ష్కారమయ్యే వరకు సమ్మెకు విరమించే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవ హరించడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి ఉద్యో గుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఉసేనప్ప, గోపాల్, ప్రణీత, మురళి, సమీ, శ్రీధర్, రామాంజనేయులు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

గద్వాలలో సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

చోరీకి గురైన రూ.లక్ష.. నగదు రికవరీ

- మహిళ ను అరెస్ట్ చేసిన పోలీసులు

గద్వాల అర్బన్,డిసెంబర్ 29 : చోరీకి గురైన నగదును రికవరీ చేసినట్లు గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్సై వివరాల మేరకు.. ఈ నెలా 24వ తేదీన జిల్లా కేంద్రానికి చెందిన కుర్వకిష్టమ్మ బ్యాంకుకు వెళ్లి తన ఖాతాలోని రూ.లక్ష నగదును డ్రా చేసుకున్నది. అనంతరం సుంకులమ్మ మెట్టు సమీపంలోని ఒక దవాఖానకు వెళ్లి మందులు తీసుకునే క్రమంలో గుర్తు తెలియని మహిళ కిష్టమ్మకు సంబం ధించిన నగదు బ్యాగ్‌పై నిఘా పెట్టి కాజేసింది. కుర్వకి ష్టమ్మ ఫిర్యాదుమేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో అధునిక సాంకేతిక పరి జ్ఞానంతో చోరీ చేసిన మహిళ కదలికలను గుర్తించి పట్టుకున్నారు. మండలంలోని సంగాల గ్రామానికి చెందిన రహీలమ్మగా గుర్తించి ఆమెను పట్టుకొని పూర్తి స్థాయిలో విచారించారు. బాధితురాల దగ్గర నుంచి కాజేసిన నగదు బ్యాగును గుర్తించి రికవరీ చేసి అనంతరం అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఆవోపా నూతన కార్యవర్గం ఏర్పాటు



నాగరాజును సన్మానిస్తున్న మిత్రబృందం ప్రతినిధులు

ఆత్మకూరు, డిసెంబర్ 29 : మండల ఆవోపా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన ఈ వేడుకలో మాజీ అధ్య క్షుడు ప్రవీణ్‌కుమార్ సభా ధ్య క్షున జరి గిన కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర అధ్య క్షుడు మలి పెద్దిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికను నిర్వ హించారు. ఆవోపా అధ్యక్షుడిగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సిద్ధేశ్వర్, అర్థిక కార్యదర్శిగా గోపాలకృష్ణ, ఉపా ధ్యక్షులుగా విశ్వనాథం, శివరా ముడు, సహదేవుడు, రాజేంద్రప్ర సాద్, జగదీశ్, కరుణాకర్, సంయుక్త కార్యదర్శులుగా ఈశ్వరయ్య, రమేశ్‌శెట్టి, లక్ష్మీనారాయణ, ప్రదీప్, ఉద య్‌కుమార్, నరేశ్, సుధీర్, నిర్వహణ కార్యదర్శులుగా చంద్రుడు, రాఘవేంద్ర, మహేశ్, అన్వేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కార్యవర్గం రాష్ట్ర, జిల్లా కార్యవర్గాల నేతృత్వంలో ప్రమాణ స్వీకారం నిర్వ హించారు. కార్య క్రమంలో రాష్ట్ర ఆవోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఆర్థికకార్యదర్శిగా శ్రీనివాసులు, ఛీఫ్ కోఆర్డినేటర్ కుమారస్వామి, జిల్లా ఆవోపా అధ్య క్షుడు శ్రీనివాసులు, మహిళా విభాగ్ అధ్యక్షుడు శైలజ, ఉమ్మడి జిల్లా జోనల్ చైర్మన్ పాండు, జోనల్ సెక్రటరీ వెంక ట్వేర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శిగా ప్రసాద్, కల్వరాజయ్య, నీలేశ్, చంద్రశేఖర్, వెంక ట్వేర్లు, అన్నపూర్ణ, బాలేశ్వర్, షర్మిల, కిషోర్, శ్రీధర్, నరేశ్, సృజన, యాద గిరి పాల్గొన్నారు.

వేర్వేరు కేసుల్లో ఏడుగురు ఆరెస్ట్

- రెండు సెల్‌ఫోన్లు, ఒక ఆటో, వెండి, బంగారు స్వాధీనం
- డీఎస్పీ వెంకటేశ్వర రావు

వనపర్తి టౌన్, డిసెంబర్ 29 : ఇటీవల వనపర్తి జిల్లాలో జరి గిన వేర్వేరు సంఘటన కేసుల్లో ఏడు గురిని అరెస్ట్ చేసి రిమాం డు తరలించి వారి వద్ద నుంచి ఒక ఆటో, రెండు సెల్‌ఫోన్లు, వెండి, బంగారు ఆభర ణాలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా శేంలో మాట్లాడుతూ.. ఈ నెలా 24న ఖిల్లా ఘణపురంలోని నారాయణదాస్ వెంక ట్వేరచారి బంగారు దుకాణంలో దొంగతనం చేసిన నింది తుడు పంతగాని మన్నెంకొండ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరు గుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిం చగా బంగారు దుకాణంలో చోరీతోపాటు ఆంజనేయస్వామి ఆలయంలో కూడా పూజా సామగ్రి, యాంప్లిఫయర్, చిన్న విగ్రహాలు ధ్వంసం చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. అతని నుంచి 14 గ్రాముల బంగారం, 6.15 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నవంబర్ 26న గోపాల్‌పేట మండలం ఏదుట్ల గ్రామంలో వెంక టయ్య, వెంకటరమ ణకు చెందిన పందుల షెడ్డు నుంచి 50 పందులను దొంగిలించిన అయిజ మండలానికి చెందిన ఎరుకలి ఆంజనేయులును అదుపులోకి తీసుకొని విచారించగా కర్నూ ల్‌కు చెందిన తన స్నేహి తులు బాల రాజు, మహేశ్‌లతో కలిసి బొలెరో వాహనంలో పందులను దొంగ తనం చేసి బెంగూ ళూరులో విక్రయిస్తున్నామని చెప్పారన్నారు. అదే విధంగా పెద్దమందడి మండలంలోని 25 పందులను దొంగతనం చేసినట్లు చెప్పారు. ముందుగా పల్సర్ బైక్‌పై గోపాల్‌పేట, పెద్దమందడి మండలంలో రెక్కి నిర్వహించి స్నేహితులకు సమాచారం ఇవ్వగా వారంతా కలిసి పందులను దొంగతనం చేసేవారన్నారు. ఈ నెలా 31న జరుగనున్న న్యూ ఇయర్ వేడుకల కోసం బైక్‌పై గోపా ళీటకు వచ్చిన మహేశ్ రెక్కి చేస్తుండగా పోలీసులకు పట్టుబ డ్డారన్నారు. పెబ్బేరులో శనివారం సంత రోజుల్లో సెల్‌ఫోన్లు దొంగతనం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం, పల్నాడు జిల్లాలకు చెందిన లక్ష్మీ దుర్గా రావు, లక్ష్మణ్‌రావు, సాగర్‌బాబు, షేక్‌బా బ్జీను అరెస్ట్ చేసి వారి నుంచి రెండు సెల్‌ఫోన్లు, ఒక ఆటోను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు నలు గురు ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రద్దీ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్నారని, వీరందరిపై ఆయా ప్రాంతాల్లో గతంలో కేసులు నమోదయ్యాయని చెప్పారు. సీసీ కెమెరాల ఆధారంగా అనుమానాస్పదులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారిం చగా, చేసిన నేరాలను ఒప్పుకున్నారని డీఎస్పీ చెప్పారు. ఈ సమా శేంలో కొత్తకోట సీఐ రాంబాబు, ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, గోపాల్‌పేట, పెబ్బేరు ఎస్సైలు సురేష్‌గౌడ్, యుగంధర్ డ్డి, హరిప్రసాద్, నరేశ్ తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

40 ఏండ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు

పెబ్బేరు, డిసెంబర్ 29 : 40 ఏండ్ల కిందట విద్యార్థి జీవితం నుంచి విడిపో యిన వారు మళ్లీ కలుసుకున్న అపూర్వ ఘట్టానికి పెబ్బేరులోని సహారా ఫంక్షన్ హాలు వేదికైంది. శ్రీరంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 సంవత్సరం పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట శ్రీరంగాపురం రంగనాయక స్వామి వారిని దర్శిం చుకున్న వారు తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పెబ్బేరులో సమావేశమై విద్యా బుద్ధులు చెప్పిన 11మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కురుమూర్తి, అనిత, లక్ష్మీ, వెంకటేశ్వర రెడ్డి రఘునా థ్‌రెడ్డి, తిరుపతయ్య గౌడ్, వెంక ట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో కలుసుకున్న శ్రీరంగాపురం విద్యార్థులు

రిటైర్ట్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

వనపర్తి టౌన్, డిసెంబర్ 29 : ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగు సంఘం డైరీని సంఘ గౌరవ అధ్య క్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్, రాష్ట్ర అదనపు కార్యదర్శి సత్యన్నచారి మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసు కోవడం చాలా గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ఉపాధ్య క్షులు రాంచంద్రా డ్డి, కార్యదర్శి అంజయ్య, కోశాధికారి ఉపేందర్, సలీం, సత్యనారాయణగౌడ్, ఉన్నారు.

హాస్టళ్లలో సదుపాయాలు కల్పించాలి

ఎస్సీ బాలుర హాస్టల్‌ను పరిశీలిస్తున్న కుర్వ పల్లయ్య

మానవపాడు, డిసెంబర్ 29 : వసతిగృహ విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని బీఆర్ఎస్వీ జిల్లా కోర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎస్సీ హాస్టళ్లలో పడుకోవడానికి బెడ్స్ లేక ఖాళీ మంచాలపై విద్యార్థులు పడుకుంటున్నారని, ఇది రేవం ద్డి ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. తక్షణమే బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని హాస్టళ్లలో ఆర్‌వో ప్లాంట్లను రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకురవాలన్నారు. కార్యక్రమంలో మాధవ్, పరు శా ముడు, నరేశ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీని పరామర్శించిన బీఆర్ఎస్ నేత

గద్వాల అర్బన్, డిసెంబర్ 29 : మాజీ ఎంపీ మంద జగన్నాథం అనారోగ్యానికి గురి హైదరాబాద్‌లోని దవా ఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ అదివారం సాయంత్రం హైదరాబా డ్‌లో మంద జగన్నా థును పరామర్శించారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

అమరచింత, డిసెంబర్ 29 : గద్వాల జిల్లా ఉండవెల్లిలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అమరచింత జీఎస్‌నగర్ కాలనీకిచెందిన బెక్కం రాములు మృతి చెందిన ట్టూ కుటుంబసభ్యులు తెలిపారు. పదేండ్ల కిందట గద్వాల మండలం కొత్తపల్లికి చెందిన మాధురితో వివాహం జరి గింది. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కూతురు ఉన్నది. బెక్కం రాములు మద్యానికి భానిసై భార్య పిల్లలను పట్టించుకోక పోవడంతో ఆమె తల్లిదం డ్రుల దగ్గర ఉంటుంది. కాగా అప్పుడప్పుడు భార్య పిల్లలకు దగ్గరకు వెళ్లున్న అతను గత రెండు రోజుల కిందట అమరచింత నుంచి వెళ్లాడని, ఆదివారం తెల్లవారు జామున ఉండవెల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడన్నారు.

అలంపూర్ చౌరస్తాలో...

అలం పుల్ చౌరస్తా, డిసెంబర్ 29 : జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తిని వాహనం ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. ఏఎస్సై సుబ్బారెడ్డి కథనం ప్రకారం.. ఉండవల్లి మండలంలోని అలం పుల్ చౌరస్తా సమీపంలో హైదరా బ్‌ నుంచి కర్నూల్ వెళ్లే రహదారిపై గుర్తు తెలియని వ్యక్తిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. వ్యక్తి వయస్సు 35నుంచి40 ఏండ్లు ఉంటాయని తెలిపారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మృత డోన్ని అలంపూర్ దవా ఖానకు తరలించామని తెలిపారు. శరీరంపై లైట్ ఆరెంజ్ కలర్ టీ షర్టు, బూడిదరంగు ప్యాంట్ ధరించాడని, బక్కపలుచగా ఉన్నాడన్నారు. వ్యక్తిని గుర్తుపట్టిన వారు 8712670284, 8712670286 ఫోన్ నెంబర్లకు తెలుపాలని ఏఎస్సై తెలిపారు.

నేడు భగీరథ నీటిసరఫరా నిలిపివేత

ధరూరు, డిసెంబర్ 29 : జోగులాంబ గద్వాల జిల్లాలో నేడు మిషన్ భగీరథ వాటర్ సర ఫా నిలిపి ఫేస్తున్నట్లు డీఈ రవిచంద్రకుమార్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని రేవులపల్లిలో నీటిశుద్ధి కర్మాగారం శుభ్రం చేస్తున్నందున నేడు భగీరథ నీరు పంపిణీ బంద్ చేస్తున్నట్లు తెలిపారు.

వాచర్లకు జీతాలు పెంచాలి

పెబ్బేరు, డిసెంబర్ 29 : ఉపాధిహామీ కింద కార్యక్రమంలో వాచర్లుగా పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజ నేయులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కంచిరావుపల్లిలో జిల్లా వాచర్ల కమిటీ సమావేశం నిర్వహించారు.

సంస్థాగతంగా బలోపేతానికి సిద్ధంకావాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 29 : సంస్థాగత టీయూడ బ్లూజే ఐజేయూ బలోపేతానికి జర్నలిస్టులు సిద్ధం కావాలని రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం టీఎన్‌జీవో భవనంలో జిల్లా జర్నలిస్టుల సంఘం సమా శేంనికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో సంఘం సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. సమా శేంలో రాష్ట్రకౌన్సిల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు బాల స్వామి, ఊశన్న ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, KHASIM ALI S/o MOHIUDDIN ALI, R/o 3-2-61,Veerannapet, Mahabubnagar- 509001, TG, hereby affirm that I, have changed My Name from KHASIM ALI S/o MOHIUDDIN ALI (Old name) to MOHAMMED KHASIM ALI S/o MOHIUDDIN ALI (New name).
NT-MBNR

WANTED

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తె